www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 7 జులై 2023
5
ఏలూరు



చినవెంకన్నకు రూ.3.70 కోట్ల ఆదాయం

ఆలయ కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం హుండీలను గురువారం ఉదయం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ లెక్కించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు తెలిపారు. స్వామివారికి గడిచిన 36 రోజులకు గాను రూ.3,70,46,060 ఆదాయం వచ్చిందని తెలిపారు. యాత్రికులు కానుకల రూపేణా 569 గ్రాముల బంగారం, 11 కేజీల 638 గ్రాముల వెండి, పాత రూ.500 (24 నోట్లు), రూ.1000 (8 నోట్లు), విదేశీ కరెన్సీ వచ్చినట్లు తెలిపారు.

సబ్సిడీ టమోటా ఎక్కడ..!



ప్రభుత్వం చెబుతున్న మాటలకు, ఆచరణకు పొంతన లేకుండాపోయింది. బహిరంగ మార్కెట్లో కూరగాయల ధరలు సామాన్యులను బెంబేలెత్తిస్తున్నాయి. టమోటా కిలో రూ.వంద దాటడంతో రైతుబజార్లలో సబ్సిడీపై ఇస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా జిల్లాలో ఎక్కడా అమలుకాని దుస్థితి నెలకొంది. అల్లంతోపాటు మిగిలిన కూరగాయలు, పప్పుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజానీకం విలవిల్లాడిపోతున్నారు. రేషన్ దుకాణాల్లో అందించే కందిపప్పు, పంచదార కూడా ఈ నెల ఎగనామం పెట్టడంతో జనం పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

- పక్క జిల్లాలో ఇస్తున్నా జిల్లాలో అమలుకాని దుస్థితి
- మార్కెట్లో మండిపోతున్న కూరగాయల ధరలు
- అల్లం కిలో రూ.250కుపైనే
- చిక్కుడు, బీన్స్, పచ్చిమిర్చి ధరలన్నీ అందనంత ఎత్తుకి
- కూరగాయలు కొనాలంటే జనం హడల్
- చుక్కల్లో పప్పుల ధరలు
- రేషన్ కోటాలో కానరాని కందిపప్పు, పంచదార

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కూరగాయల ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకి ఎగబాకాయి. వారానికి సరిపడా కొనుగోలు చేయాలంటే రూ.వెయ్యి ఖర్చుయ్యే దుస్థితి నెలకొంది. జనాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోని దుస్థితి నెలకొంది. ముఖ్యంగా టమోటా ధర రైతుబజార్లలో కిలో రూ.98 పలుకుతుండగా బహి రంగ మార్కెట్లో రూ.వందకుపైనే పలుకుతున్న పరిస్థితి ఉంది. రైతుబజార్లలో కిలో రూ.50కు టమోటా అందిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా జిల్లాలో ఎక్కడా అమలుకాని పరిస్థితి నెలకొంది. పక్కజిల్లాలో సబ్సిడీపై ఇస్తున్నా జిల్లాలో అమలు కాకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు జిల్లాలో నాలుగు రైతుబజార్లు, పశ్చిమగోదావరి జిల్లాలోని మూడు రైతుబజార్లలోనూ సబ్సిడీ ధరపై టమోటా అందించని దుస్థితి నెలకొంది. దీంతో టమోటా కొనుగోలు చేయాలంటేనే జనం భయపడే పరిస్థితి నెలకొంది. టమోటా ఒక్కటే కాకుండా అనేక కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోయాయి. అల్లం కిలో రూ.250 పలుకుతోంది. దీంతో అల్లం కొనుగోలు చేయడమే జనం మానేసిన పరిస్థితి ఉంది. కూరల్లో నిత్యం ఉపయోగించే పచ్చిమిర్చి ధర రైతుబజార్లలో కిలో రూ.90 పలుకుతుండగా బహిరంగ మార్కెట్లో కిలో రూ.వందకుపైనే అమ్ముతున్న పరిస్థితి ఉంది. చిక్కుడుకాయలు ధర కిలో రూ.94కు చేరింది. బీన్స్ కిలో రూ.120, బీరకాయ కిలో రూ.50, కాకర కిలో రూ.64, క్యారెట్ కిలో రూ.44 ఇలా ప్రతి కూరగాయ ధర భారీగా పెరిగిన పరిస్థితి నెలకొంది. మొన్నటి వరకూ నలుగురు సభ్యులున్న కుటుంబానికి వారానికి రూ.500 సంత ఖర్చు అయితే ఇప్పుడు రూ.వెయ్యి ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. కూర ఎక్కువగా తినాలని, విటమిన్స్, ప్రొటీన్స్ వస్తాయని వైద్యులు చెబుతారు. పెరిగిన ధరలతో పావు కిలో కొనుగోలు చేసి ఇంటిల్లపాది తినాల్సిన దుస్థితి దాపురించింది. దీంతో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ధరలను అదుపు చేయాల్సిన ప్రభుత్వం తమకు ఏమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తోంది. దీంతో సామాన్య ప్రజానీకానికి ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

రైతుబజార్లలో పలు కూరగాయల ధరలు..
(కిలో-రూపాయల్లో)

టమోటా	98
పచ్చిమిర్చి	90
చిక్కుడుకాయలు	94
బీన్స్	120
అల్లం	250
బీరకాయ	50
కాకర	64
చామదుంప	44
క్యారెట్	44
బీట్‌రూట్	40
పప్పుల ధరలు (కిలో-రూపాయల్లో)	
కందిపప్పు	138
మినపప్పు	112
పెసరపప్పు	115
శనగపప్పు	72
సన్‌ఫ్లవర్ నూనె	174
పామాయిల్	92
పంచదార	41

పప్పులు, నూనెల ధరలు ఆకాశంలోనే..

కూరగాయల ధరల ఆకాశాన్నంటడంతో పప్పులు కొనుగోలు చేయాలన్నా వీలుకాని పరిస్థితి నెలకొంది. పప్పుల ధరలు చూసి జనం బెంబేలెత్తిపోతున్నారు. ఏ పప్పు కొనుగోలు చేయాలన్నా కిలో రూ.వందకు పైగానే పలుకుతోంది. బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు రూ.138 వరకూ పలుకుతుండగా, మినపప్పు రూ.112, పెసరపప్పు రూ.115, శనగపప్పు రూ.72, సన్‌ఫ్లవర్ నూనె కిలో రూ.174, పామాయిల్ రూ.92, పంచదార కిలో రూ.42 వరకూ పలుకుతున్నాయి. దీంతో అటు కూరగాయలు కొనలేక, ఇటు పప్పులు కొనలేక సామాన్య ప్రజానీకం అర్థాకలితో గడపాల్సి వస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రతినెలా రేషన్ వాహనాల్లో అందించే కందిపప్పు, పంచదార సైతం ఈ నెల అందించకుండా ఎగనామం పెట్టింది. దీంతో సామాన్యులు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేయలేక విలవిల్లాడుతున్నారు.

టమోటాపై సబ్సిడీ ధర ఇంకా జిల్లాలో అమలు కాలేదు

మహేంద్రనాథ్, మార్కెటింగ్‌శాఖ ఎడి, ఏలూరు జిల్లా

జిల్లాలోని రైతుబజార్లలో ఇంకా టమోటాకు సబ్సిడీ ధర అమలు కాలేదు. రెండు, మూడు రోజుల్లో అమలయ్యే అవకాశం ఉంది. ఏలూరు జిల్లాలో నాలుగు రైతుబజార్లు ఉన్నాయి.

కూరగాయలు కొనాలంటేనే భయమేస్తోంది

పి.వరలక్ష్మి, గృహిణి, ఏలూరు

వారానికి సరిపడా కూరగాయలు కొనాలంటేనే భయమేస్తోంది. గతంలో ప్రతివారం కిలో టమోటా తీసుకునేవాళ్లం. కిలో టమోటా ధర రూ.రైతుబజార్లలో 98 వరకూ ఉండటంతో పావుకిలో మాత్రమే కొనుగోలు చేయాల్సి వచ్చింది. అల్లం ధర కిలో రూ.250 పలకడంతో ఇక మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. టమోటాకు సబ్సిడీ ధర అమలు చేయడంతోపాటు కూరగాయల ధరలను ప్రభుత్వం అదుపుచేయాలి. లేకపోతే సామాన్యులం ఎలా బతకాలి.

పచ్చడి, మజ్జిగతోనే రోజులు గడపాల్సి వస్తోంది

ఎం.సత్యవతి, గృహిణి, నిడమర్రు మండలం

కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ముఖ్యంగా నిత్యం వంటల్లో వాడే టమోటా, పచ్చిమిర్చి, అల్లం వంటి ధరలు కిలో రూ.వందకుపైనే పలుకుతున్నాయి. వారానికి సరిపడా కూరగాయలన్నీ కొనుగోలు చేయాలంటే రూ.వెయ్యి ఖర్చుయ్యే పరిస్థితి ఏర్పడింది. దీంతో పచ్చడి, మజ్జిగతోనే రోజులు గడపాల్సి వస్తోంది.





నినదిస్తున్న నేతలు

ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం వద్దు

సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన

ప్రజాశక్తి - కైకలూరు

ప్రజలకు హాని కలిగించేలా పల్లెవాడ రెవెన్యూ పరిధిలో ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం చేయవద్దంటూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు ఆందోళన నిర్వహించారు. గురువారం మండలంలోని నర్సయ్యపాలెంలో ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణ ప్రాంతాన్ని సిపిఎం జిల్లా నాయకులు పరిశీలించారు. ఆక్సిజన్ ప్లాంట్ సమీపంలోనే తాగునీటి చెరువు, జగనన్న ఇళ్ల కాలనీ ఉండటాన్ని వారు గుర్తించారు. ఆ ప్రాంతంలో ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ నర్సయ్యపాలెంలో ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం వల్ల ప్రజల తాగునీటి చెరువుకు, జగనన్న ఇళ్ల కాలనీ నిర్మాణానికి ఇబ్బంది వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ గ్రామానికి ఏకైక తాగునీటి చెరువు కాలుష్యం బారిన పడితే ప్రజలు తాగడానికి నీళ్ల దొరకక ఇబ్బందులు పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణంతో జగనన్న కాలనీలో ప్రజల ఇళ్ల నిర్మాణం కూడా ఆపుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ప్రజలకు నష్టం కలిగించే ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం తక్షణం ఆపకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్, కలిదిండి మండల కార్యదర్శి శేషపు మహంకాళిరావు, నేతలు జక్కుల మహేష్, గ్రామప్రజలు బోయిన శివనాగరాజు, పటకుల రమేష్, మాడపాటి రవి, చావలీ రాంబాబు, బోయిన శ్రీను, గంగుల రామారావు, బోయిన సత్యనారాయణ, పటకుల రామకృష్ణ పాల్గొన్నారు.



నినదిస్తున్న సిపిఎం నేతలు, గ్రామస్తులు, దళితులు

రొయ్యల చెరువులు తవ్వితే సహించబోం

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - మండవల్లి

దళితులకు తాగునీరు అందకుండా రోగాల బారిన పడేలా రొయ్యల చెరువులు తవ్వితే సహించేది లేదని, దళితులకు సిపిఎం అండగా ఉండి పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి స్పష్టం చేశారు. కానుకొల్లు దళిత కాలనీ వెనుక ఉన్న పొలాలను రొయ్యల చెరువుగా మార్చొద్దు అంటూ ఆందోళనకు దిగిన దళితులను కలిసి ఆయన గురువారం మాట్లాడారు. అనుమతులు లేకుండా తవ్వకాలు చేపట్టిన రొయ్యల చెరువును, గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గ్రామానికి వెనుక ఉన్న పొలాలను రొయ్యల చెరువులుగా తవ్వొద్దని దళితులు వేడుకుంటుంటే తవ్వే తీరాలని చెరువుదారుడు దళితులపై దౌర్జన్యానికి దిగడం దారుణమన్నారు. ఇప్పటికే రాజకీయ నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకు, రానున్న ఎన్నికల్లో లాభం పొందేందుకు నియోజకవర్గం మొత్తం చెరువులు తవ్వేందుకు సిద్ధపడ్డారని విమర్శించారు. రెవెన్యూ అధికారులు, రాజకీయ నాయకులు చెరువుదారుడికి అండగా ఉన్నారని, పైగా చెరువు తవ్వుకోవడానికి అనుమతులివ్వలేదని, పోలీసులు ఎందుకొచ్చారో తెలియదని రెవెన్యూ అధికారులు, రొయ్యల చెరువు తవ్వుకోవడానికి అనుమతులు లేవని చూపిస్తే వెళ్లిపోతామని పోలీసులు మాట్లాడటం వెనుక ఆంతర్యమేమిటో అందరికీ తెలుసు అన్నారు. ఇప్పటికే అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మితిమీరి సాగుతున్న రొయ్యల సాగుల వల్ల పర్యావరణంతోపాటు గాలి, నీరు కలుషితమైపోయాయని, గ్రామాల్లోని ప్రజలకు తాగేందుకు గుక్కెడు తాగునీరు దొరకని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నలుగురు వ్యక్తులు ఆర్థికంగా సంపాదించడం కోసం ప్రారంభించిన చెరువులు వ్యవసాయాన్ని మింగేసి నేడు లక్షల మంది ప్రజలను అంతుచిక్కని రోగాల బారిన పడేస్తుందని తెలిపారు. దీంతో ప్రజలు వ్యాధుల బారి నుండి బయటపడే విధంగా వైద్యశాలల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా చితికి పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఎక్కువ శాతం ప్రజలు ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నది ఈ ప్రాంత ప్రజలేనని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. దళిత కాలనీ వెనుక ఉన్న పొలాల్లో గ్యాస్ సంబంధిత పైపులు, మిలటరీ భూములు, ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ చెరువు తవ్వకానికి రెవెన్యూ, పోలీసులు సహకరించడం సిగ్గుచేటని అన్నారు. గెలిపిస్తే అండగా ఉంటానని నమ్మబలికి భార్యని ఎంపిటిసి సభ్యురాలిగా గెలిపించుకున్న సత్యనారాయణ ఇప్పుడు అదే ప్రజలను రోగాలబారిన పడేసి అమాయక దళితుల ప్రాణాలు తీసేలా రొయ్యల చెరువు తవ్వాల్సిందేనని అనడం దారుణమని అన్నారు. ప్రభుత్వ భూమి ఏదైనా ఉంటే అది ప్రభుత్వానికి లేదా పేద ఎస్‌సి, ఎస్‌టిలకు, లేదా ఇతర కులాల్లోని పేదలకు చెందాలే తప్ప సత్యనారాయణ ఆక్రమించుకోవడానికి మాత్రం కాదన్నారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి అనుమతులు లేకుండా తాగునీటి బావులు పాడయ్యేలా చేపట్టిన రొయ్యల చెరువుల తవ్వకాలను నిలుపుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో దళితులకు అండగా పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం రొయ్యల చెరువు తవ్వకాలు నిలుపుదల చేయాలని కోరుతూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ ఎస్.మహంకాళరావు, దళితులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కలిదిండి : కంచె చేను మేసిన చందంగా కైకలూరు ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు ఏకపక్షంగా ఆక్వా చెరువుల అక్రమ తవ్వకాలకు కొమ్ముకాయడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. మండలంలోని ఎస్ఆర్‌పి అగ్రహారంలో అక్రమంగా తవ్వకాలు సాగుతున్న ఆక్వా చెరువుల ప్రాంతాలను సిపిఎం ప్రతినిధి బృందం గురువారం పరిశీలించింది. బాధితులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ పరిధిలో మూడు వేల మంది ప్రజలకు రక్షిత మంచినీటిని అందించే చెరువు పక్కనే అక్రమంగా చేపల చెరువులు తవ్వడం దారుణమన్నారు. మూడు గ్రామాల ప్రజలు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారుల అండదండలతో బడాబాబులు చెరువులు తవ్వుతున్నా జిల్లాస్థాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. ఎంఎల్ఎ వద్దకు బాధితులు వెళ్లినా ఫలితం లేకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆక్వా చెరువుల అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్, మండల కార్యదర్శి శేషపు మహంకాళరావు, గ్రామస్తులు పడమటి పాపారావు, గూడవల్లి రాజశేఖర్, పామర్తి సూరిబాబు, కట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ అధికారులకు రాష్ట్రస్థాయి పురస్కారాలు

ఉంగుటూరు: రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ డిఇ సోమేశ్వరరావు, ఎఇ చిలకా సురేష్‌బాబులకు రాష్ట్రస్థాయి అవార్డులు దక్కాయి. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థను 1979 జులై 4న స్థాపించారు. ఈ క్రమంలో ఆ సంస్థ 44వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ప్రతి జిల్లా నుంచి డిఇ, ఎఇల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి ఈ నెల 5న విజయవాడలో జరిగిన కార్యక్రమంలో అవార్డులు బహూకరించారు. తాము గృహనిర్మాణ సంస్థ ఎమ్‌డి లక్ష్మీషా, జెఎమ్‌డి శివప్రసాద్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నామని డిఇ సోమేశ్వరరావు, ఎఇ సురేష్‌బాబు గురువారం తెలిపారు. ఉంగుటూరు మండలంలో జగనన్న కాలనీల్లో 2600 ఇళ్లు మంజూరైతే వాటిలో రెండు వేల ఇళ్ల నిర్మాణం ప్రారంభించగా 1600 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యి లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకున్నారు. ఉంగుటూరు కాలనీలో ప్రవేశ ద్వారం (ఆర్చి) త్వరితగతిన పూర్తి చేసినందుకు ఉత్తమ అవార్డులు దక్కాయని ఎఇ తెలిపారు. ఈ సందర్భంగా వారికి పలువురు మండల అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు. గృహ నిర్మాణ సంస్థ భీమడోలు ఎఇ సిహెచ్ సతీష్ జిల్లాస్థాయిలో ఉత్తమ అధికారిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఏలూరులో గహ నిర్మాణ సంస్థ బుధవారం రాత్రి నిర్వహించిన సంస్థ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ పథక సంచాలకులు జాన్ మోషే, ఇతర అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా సత్కార గ్రహీత గురువారం భీమడోలులో మాట్లాడారు. మండలానికి కేటాయించిన 2076 జగనన్న గృహాల్లో 50 శాతం నిర్మాణాలు అన్ని విధాలుగా పూర్తయి గృహప్రవేశాలు జరిగాయన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు అనుబంధ రంగం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒకు అంగన్‌వాడీ వర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వర్కర్లకు సంబంధించిన 15 డిమాండ్లు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి.రాజు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి పి.రాజకుమారి, బి.సుజాత, జి.కుమారి, వి.నాగలక్ష్మి, ఎం.రాజకుమారి, పి.కనకదుర్గ పాల్గొన్నారు.

అమ్మఒడిని విద్యార్థుల ఉన్నతికే వాడాలి

ఎంఎల్‌ఎ పుప్పాల వాసుబాబు

ప్రజాశక్తి - భీమడోలు

అమ్మఒడి సొమ్మును విద్యార్థుల అభ్యున్నతికి మాత్రమే వాడాలని ఎంఎల్‌ఎ పుప్పాల వాసుబాబు విద్యార్థుల కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. భీమడోలు హైస్కూల్లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ మండలానికి కేటాయించిన అమ్మఒడిని లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా 5,482 మంది విద్యార్థుల లబ్ధి కోసం మంజూరైన రూ.8 కోట్ల 22 లక్షల నమూనా చెక్కును విడుదల చేశారు. అనంతరం జగనన్న విద్యా కానుకలను అందజేశారు. అంతకుముందు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడారు. ఆంగ్ల విద్య నేర్చుకుంటే ప్రపంచస్థాయికి ఎదగొచ్చనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన విధానాన్ని అమలు చేస్తున్నారని వివరించారు. ఎంపిపి కనుమాల రామయ్య, భీమడోలు సర్పంచి సునీత మాన్సింగ్, ఎంపిడిఒ సిహెచ్ పద్మావతిదేవి మాట్లాడారు. అనంతరం భీమడోలు గ్రామ సచివాలయం-2లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎంఎల్‌ఎ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, వైసిపి ప్రముఖులు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

భీమడోలులో రాయగడ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్

సౌత్ ఈస్టర్న్ రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎఆర్‌కె.త్రిపాఠి

ప్రజాశక్తి - భీమడోలు



రైల్వే అధికారులను సత్కరిస్తున్న భీమడోలు గ్రామస్తులు

ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని భీమడోలు రైల్వే స్టేషన్లో గుంటూరు - రాయగడ ఎక్స్‌ప్రెస్ హాల్ట్ సౌకర్యం కల్పించినట్లు సౌత్ ఈస్టర్న్ రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎఆర్‌కె.త్రిపాఠి తెలిపారు. గురువారం ఉదయం ఒంటి గంట సమయంలో భీమడోలులో ఆగిన రాయగడ ఎక్స్‌ప్రెస్‌కు స్థానికులు స్వాగతం పలికారు. ట్రెయిన్ డ్రైవర్, సహాయ డ్రైవర్‌ను సత్కరించి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా భీమడోలు డైమండ్ లయన్స్ క్లబ్ పూర్వాధ్యక్షులు టివి.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఇంత వరకూ భీమడోలు రైల్వే స్టేషన్‌లో రాయగడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్‌కు మాత్రమే హాల్టు ఉండేదని, ప్రస్తుతం గుంటూరు - రాయగడ ఎక్స్‌ప్రెస్‌కు హాల్టు కల్పించడం వల్ల ద్వారకాతిరుమల, భీమడోలు దాని పరిసరాల నుంచి యాత్రికులు, ప్రయాణికులు మరో ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరంతోపాటు, విశాఖపట్నం ఆపై ప్రాంతాలకు వెళ్లేందుకు సౌకర్యం లభించిందన్నారు. ఈ క్రమంలో గతంలో భీమడోలు స్టేషన్‌లో ఆగే కాకినాడ -తిరుపతి, తిరుపతి - కాకినాడ ఎక్స్‌ప్రెస్‌కు రైళ్లకు హాల్ట్ కల్పించాలని కోరారు. అలాగే భీమడోలు రైల్వేస్టేషన్లో రిజర్వేషన్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పటేలు, సుబ్బారావు, ప్రముఖులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని ధర్నా

ఏలూరు అర్బన్: అఖిల్ భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ గురువారం ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ చాకిరి సురేష్, కో కన్వీనర్ తొర్లపాటి రాజు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల యాభై ఆరు వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, అందుకోసం ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారని తెలిపారు. అయితే జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి నాలుగేళ్లయినా ఇంతవరకూ జాబ్ క్యాలెండర్ ఊసే లేదని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాలు, కరోనా సమయంలో వైద్య శాఖలో కొన్ని, అరకొర ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో కొన్ని ఎపిపిఎస్సి ద్వారా 4,594 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసిందని, ఖాళీగా ఉన్న ఎపిపిఎస్‌సి గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4తోపాటు ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్, ఇంజినీరింగ్, పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ కళాశాలల అధ్యాపకులు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు తదితర ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయకుండా యువతను నిర్వీర్యం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. మెగా డిఎస్‌సి విడుదల చేసి ఖాళీగా ఉన్న 55 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువతను సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కురెళ్ల వరప్రసాద్, వడ్డే రామారావు, సాయిల అవినాష్, కంభం ప్రసన్నకుమార్, ఉప్పులూరి రవి పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు నేత్ర పరీక్షలు

భీమడోలు: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో భవిత కేంద్రాలు వేదికగా నిర్వహిస్తున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లల కంటి సమస్యల నిర్ధారణ శిబిరం సేవలను వినియోగించుకోవాలని ఐఇఆర్‌టి జిల్లా సహ సమన్వయకర్త బి.భాస్కరరాజు కోరారు. ఈ కార్యక్రమం భీమడోలు భవిత కేంద్రంలో గురువారం ప్రారంభమైందని జిల్లాలోని వివిధ భవిత కేంద్రాల్లో ఈ నెలాఖరు వరకూ కొనసాగుతుందని తెలిపారు. శిబిరంలో వైద్య సేవలను డాక్టర్ ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్య రిహేబిటేషన్ సెంటర్ వారు నిర్వహిస్తారని, ప్రాథమిక పరీక్షల అనంతరం చికిత్స అవసరమైన వారికి, శస్త్ర చికిత్స అవసరమైన వారికి విజయవాడలోని వారి వైద్యశాలలో వైద్య సేవలు ఉచితంగా అందజేస్తారని ఆయన తెలిపారు. గతంలో భవిత కేంద్రాల్లో ఏడు రకాల వైకల్యాలు కలిగిన వారిని మాత్రమే చేర్చుకునే వారిని, ప్రస్తుత ఆ సేవలను 21 రకాల వైకల్యాలకు వర్తింపజేస్తున్నారని వివరించారు. ప్రస్తుతం క్యాంపు నిర్వహిస్తున్న భీమడోలులో 40 మంది పిల్లలకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో విద్యాధికారులు పాల్గొన్నారు.

కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

బుట్టాయగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని తహాశీల్దార్ కార్యాలయం వద్ద పిడిఎస్‌యు ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ కె.గంగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు బి.వినోద్ మాట్లాడుతూ కళాశాలలు ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నప్పటికీ బుట్టాయగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నేటికీ పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. జగన్ ప్రభుత్వం కళాశాలలు పున:ప్రారంభం అయ్యేనాటికి నాడు - నేడు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చి నేటికీ పూర్తి చేయలేదన్నారు. దీనివల్ల ముఖ్యంగా విద్యార్థులు బాత్‌రూమ్‌లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కళాశాలలో జువాలజీ, బయోకెమిస్ట్రీ, అకానమీ అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అధ్యాపకులు లేక విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. పాఠ్యపుస్తకాలు, అధ్యాపకులు సమస్యను పరిష్కరించాలని, నాడు - నేడు పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే కళాశాలలోని కాంట్రాక్టు అధ్యాపకులను నిర్దిష్ట కాలపరిమితితో సంబంధం లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి - ముసునూరు

గ్రామాల అభివృద్ధికి ఎనలేని సేవలందించిన ఘనత జగన్‌కి దక్కుతుందని నూజివీడు ఎంఎల్‌ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. గురువారం రమణక్కపేటలో రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని, రూ.23 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.1.83 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంఎల్‌ఎ ప్రారంభించారు.

పలు ఆశ్రమాలకు నిత్యావసరాలు

జంగారెడ్డిగూడెం:రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా ఆశ్రమాలకు నిత్యావసరాలు అందించారు. గురువారం రోటరీ మహిళా సభ్యురాలు నరం రేణుక పుట్టినరోజు సందర్భంగా రోటరీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రోటరీ కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్ నిర్వహణలో అధ్యక్షులు రాంగల దేవీప్రసాద్ సారథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బుట్టాయగూడెం రోడ్‌లోని అమ్మ ప్రేమ ఆదరణ సేవా సంస్థ అనాథాశ్రమం, సీతామహాలక్ష్మి వృద్ధాశ్రమానికి బియ్యం, కాయగూరలు, నూనె, పప్పులతో కూడిన నిత్యావసరాలు నరం రేణుక, కోటేశ్వరరావు దంపతులు కుమారుడు ఉదయకిరణ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంగల దేవీప్రసాద్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలుగా మలచి రోటరీ ద్వారా నిత్యావసరాలు అందించిన రేణుక కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

'దళితులపై అనుచిత వ్యాఖ్యలు తగవు'

ఉంగుటూరు :సోషల్ మీడియాలో దళిత ఉప కులాలైన మాల, మాదిగలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పంచ్ ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలని టిడిపి ఎస్‌సి సెల్ ఉంగుటూరు మండల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నారాయణపురంలో మండల స్థాయి ఎస్‌సి విభాగం సమావేశం నిర్వహించారు. దళితులపై ఇక మీదట ఇటువంటి నోరు జారితే సహించేది లేదని హెచ్చరించారు.

జగనన్న విద్యాకానుకను వినియోగించుకోవాలి

ఉంగుటూరు :జగనన్న విద్యా కానుకను విద్యార్థులందరూ వినియోగించుకోవాలని ఎంఇఒ-1 రవీంద్ర భారతి తెలిపారు. గురువారం ఉంగుటూరులోని హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రవీంద్ర భారతి మాట్లాడుతూ టెన్త్ ఫెయిలైన విద్యార్థులను పాఠశాలలో చేర్చుకొని ప్రత్యేక బోధన ఇవ్వాలన్నారు.

అటవీ భూములను పేదలకు పంచాలి

టి.నరసాపురం: అటవీ బంజరు భూములను ప్రభుత్వం పేదలకు పంచాలని సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక గండిమెట్ట వద్ద వ్యవసాయ కార్మిక సంఘం మండల సమావేశం గురువారం తాడిపర్తి జయరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మండలంలోని టి.నరసాపురం, బందంచర్ల గ్రామాల్లోని అటవీ బంజరు భూముల్లో వనసంరక్షణ సమితిలు ఏర్పాటు చేసి భూమి లేని కుటుంబానికి హెక్టారు చొప్పున వ్యక్తిగత పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

యుద్ధప్రాతిపదికన కాలువ పూడికతీత

పోలవరం : పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా మూలలంక భూముల్లో ప్రాజెక్టు మట్టి డంపింగ్ వలన పూడుకుపోయిన కొవ్వాడ కాలువను అధికారులు ఇటీవల యుద్ధ ప్రాతిపదికన పూడిక తీత పనులు నిర్వహించారు. దీంతో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, గుడిసె కురిసిన భారీ వర్షానికి కడమ్మ కాలువ ద్వారా వచ్చిన కొండవాగుల జలాలు కడమ్మ స్లూయిస్ గేట్ల ద్వారా నేరుగా గోదావరిలోకి ప్రవహించింది. ఇటీవల అఖండ గోదావరి రివర్ బండ్ అధికారులు కడమ్మ స్లూయిస్ గేట్లకు మరమ్మతులు, గ్రీజింగ్ వర్క్ చేయడంతో గేట్లు సులువుగా తెరుచుకుంటున్నాయి. ఎప్పటికప్పుడు కొండవాగుల జలాలు గోదావరిలోకి ప్రవహించడం వలన కడమ్మ కాలువకు ఇరువైపులా ఉన్న పంట పొలాలు నీట మునిగే ప్రమాదం తప్పింది. ఈ ఏడాది అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇన్‌ఛార్జి ఎపిఎంగా బాబు

ముసునూరు :మండల ఇన్‌ఛార్జి ఎపిఎంగా కె.బాబు గురువారం నియమితులైనట్లు ఎంపిడిఒ జి.రాణి తెలిపారు. ఇప్పటి వరకూ పని చేసిన ఎపిఎం దయ్యాల రాజశేఖర్ నూజివీడు ఎపిఎం, ఏరియా కోఆర్డినేటర్‌గా, ముసునూరు మండల ఇన్‌ఛార్జిగా ఎపిఎం చేయడంతో జిల్లా డిఆర్‌డిఎ అధికారుల ఆదేశాలనుసారం నూతన ఇంఛార్జ్ ఎపిఎంగా కె.బాబు బాధ్యతలు స్వీకరించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నూజివీడు రూరల్ :సర్కిల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రూరల్ సిఐ ఆర్.అంకబాబు తెలిపారు. ఆయన గురువారం మాట్లాడుతూ ఇతర ప్రాంతాలకు వెళ్లే సందర్భంలో డయల్ 100, పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలన్నారు. బంగారం మెరుగు పెట్టేవారు, వెండ్రుకలు క్రయ విక్రయాలు వంటి అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు.

నేరాలు - ఘోరాలు

వేధింపుల కేసులో యువకుని అరెస్టు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఓ యువతితో సోషల్‌మీడియాలో పరిచయం పెంచుకుని ప్రేమపేరుతో బ్లాక్ మెయిలింగ్ చేస్తున్న యువకుడిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ షణ్ముఖసాయి తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడిని మీడియా ముందు ప్రవేశ పెట్టారు. విజయనగరానికి చెందిన మిరియాల నవీన్ (25) సోషల్ మీడియా వేదికగా మహిళలను పరిచయం చేసుకుని వారిని ప్రేమించినట్లుగా సెల్‌ఫోన్‌లో ఛాటింగ్ చేస్తూ మహిళల ఫొటోలు మార్ఫింగ్ చేస్తానని బెదిరిస్తున్నాడని తెలిపారు. రూ.25 వేలు ఇవ్వకపోతే జీవితం అల్లరి పాలు చేస్తానని బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నట్లు మండలంలోని బొమ్మినంపాడుకు చెందిన ఓ యువతి ముదినేపల్లి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన ఎస్‌ఐ షణ్ముఖసాయి గురువారం మండలంలోని సింగరాయపాలెంలో సంచరిస్తున్న నవీన్‌ను చాకచాక్యంగా పట్టుకున్నారు. నవీన్‌పై వివిధ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదైనట్లు ఎస్‌ఐ వివరించారు. నిందితుడిని కైకలూరు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. నవీన్ గతంలో అనేక మంది మహిళలను ఈ విధంగా మోసం చేసినట్లు చెప్పారు. యువతులు తెలియని వారితో చాటింగ్ చేయరాదని హెచ్చరించారు.

ఐషర్ వ్యాన్, లారీ ఢీకొని డ్రైవర్‌కు గాయాలు

జీలుగుమిల్లి :ఐషర్ వాహనం, ఐరన్ లోడు లారీ ఢీ కొనడంతో రెండు వాహనాలు నుజ్జు నుజ్జయిన ఘటన మండలంలోని లక్ష్మీపురం జాతీయ రహదారిపై గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారిపై రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తున్నాయి. ఒక వాహనం అదుపు తప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొనడంతో రెండు వాహనాలు నుజ్జు నుజ్జయ్యాయి. లారీలోని ఒక డ్రైవర్‌కు గాయాలయ్యాయి. మరో డ్రైవర్ లేచి పరారయ్యాడని స్థానికులు తెలిపారు. స్థానికులు వెంటనే అప్రమత్తమై వాహనంలోని డ్రైవర్‌ను బయటకు తీయగ ఆయన స్వల్ప గాయాలతో బయట పడటంతో 108 కు సమాచారం అందించారు. డ్రైవర్‌ను 108 వాహనంలో చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను సేకరించారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

నూజివీడు రూరల్ :నూజివీడు పట్టణంలోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అక్రమ మద్యం తరలిస్తున్న వారిపై గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 106 అక్రమ తెలంగాణ మద్యం బాటిళ్లు సీజ్ చేసి, రాధాకృష్ణ అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకొని కోర్టుకు హాజరు పరిచినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌ఐలు ధనరాజు, అల్లూరయ్యలు తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు

జంగారెడ్డిగూడెం :అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జంగారెడ్డిగూడెం డిఎస్‌పి ధనుంజయుడు హెచ్చరించారు. గురువారం స్థానిక సిఐ కార్యలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం రాత్రి శ్రీనివాసపురం రోడ్డులో ఉన్న దుర్గాభవాని దాబా వద్ద జరిగిన ఘర్షణలో యజమానిపై దాడి చేసిన 8 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి ప్రవేశపెట్టారు.

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి - చాట్రాయి

డాక్టర్ బాబు జగజ్జీవన్ రాం 37వ వర్ధంతిని చిన్నంపేట గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కొమ్ము ఆనందం, జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద జగజ్జీవన్ రాం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము నాగేశ్వరరావు, చంటి, ప్రతాప్, ప్రసాద్ పాల్గొన్నారు.

బుట్టాయగూడెం: టిడిపి బుట్టాయిగూడెం క్యాంప్ ఆఫీస్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి నియోజవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మడపం కనపరాజు, ఏలూరు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు తెల్లం వెంకటేశ్వరరావు, మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొబ్బర ఎలీషా, మంగిన కొండ, కృష్ణమోహన్, పసుమర్తి భీమేశ్వరరావు, ఆకుల రాజా, రాంబాబు, పాల్గొన్నారు.

నూజివీడు రూరల్: బాబు జగజ్జీవన్ రాం ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కషి చేయాలని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. టిడిపి కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 37వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత మాజీ ప్రధాని జగజ్జీవన్ రాం కు ఎంఎల్‌ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఎంఎల్‌ఎ కార్యాలయంలో ఆయన వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, కొమ్ము వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రాం 37వ వర్ధంతి సందర్భంగా పలువురు ఘన నివాళి అర్పించారు. గురువారం పట్టణ వైఎస్‌ఆర్‌సిపి అధ్యక్షులు పిపిఎన్ చంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక ఏలూరు రోడ్‌లోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహనికి మున్సిపల్ ఛైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైస్ ఛైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ నేకూరి కిషోర్, సంకు సురేష్, బత్తిన చిన్న, సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న పాల్గొన్నారు.

టిడిపి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సాయిని సత్యనారాయణ గురవాయిగూడెం టిడిపి కార్యాలయం వద్ద బాబు జగజ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పోలవరం: అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని టిడిపి మండల నాయకులు మంగినకొండ అన్నారు. గురువారం బాబు జగ్జీవన్ రామ్ 115 వ వర్ధంతి సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణ బయట ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జల్లేపల్లి జితేంద్ర, జల్లేపల్లి రాజా, ఆకుల రాజా, యడ్ల వినోద్, సున్నం సుధీర్ రాజు, కొండే యేసు, మజ్జి అప్పారావు, కుప్పాల శ్రీను, మండల ఎమ్ఆర్‌సిఎస్ నాయకులు ఉండ్రాజవరపు పాల్గొన్నారు.

చింతలపూడి: బాబు జగజ్జీవన్ రాం దళితుల అభ్యున్నతి కోసం చేసిన పోరాటాలు, సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని ఎంఎల్‌ఎ ఉన్నమాట్ల ఎలిజా సూచించారు. చింతలపూడి పట్టణంలో బాబు జగజ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా జగజ్జీవన్ రాం, బిఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నేత ఆతుకూరి సుబ్బారావు, మిరియాల దిలీప్, పట్టణ వైసిపి అధ్యక్షులు కొప్పుల నాగేశ్వర రావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ దుర్గారావు పాల్గొన్నారు.

పట్టణంలో బాబు జగ్జివన్ రాయ్ 37వ వర్ధంతి సందర్భంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కోండ్రు దేవా అధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

డిగ్రీ ఫలితాల్లో ఎన్‌ఆర్‌ఐ విద్యార్థుల హవా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఆదికవి నన్నయ యూనివర్శిటీ డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో ఏలూరు ఎన్‌ఆర్‌ఐ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించినట్లు ఎన్‌ఆర్‌ఐ విద్యాసంస్థల సిఇఒ వి.తులసీరామ్ తెలిపారు. గురువారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మొదటి బ్యాచ్‌లోనే తమ విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. 90% మంది విద్యార్థులకు "0" గ్రేడు అనగా 92% పైబడి మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్‌ఎన్‌వి సత్యన్నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ జి.సంజీవ రావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు

ప్రజాశక్తి - ఉంగుటూరు

గోపాలపురం, పందిరెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆమెన్ స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ అశోక్, ఇవాంజలీన్ దంపతులు గురువారం పుస్తకాలు, పెన్నులు దోమల తెరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మద్దిపాటి నవీన్, వడ్లమూడి అమరేంద్ర, పాల్గొన్నారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేరా ప్రసాద్, వెంకటేష్, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు అర్బన్ :మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు నగర సమితి ఆఫీస్ బేరర్ల సమావేశం గురువారం యూనియన్ అధ్యక్షులు యలగాడ దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావే శంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏలూరు కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య విభాగంలో ఔట్సోర్సింగ్ కార్మికులు 800 వందల మంది పనిచేస్తున్నారని, కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు చేస్తామన్నారు.

సమస్యలు పరిష్కరించండి : సిపిఐ

ప్రజాశక్తి - చింతలపూడి

గత ఏడాది గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాత చింతలపూడి సంచివాలయం పరిధిలో 8 సమస్యలతో కూడిన వినతిని ఇస్తే అందులో ఒకటి మాత్రమే పరిష్కారమైందని సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు, గ్రామ కార్యదర్శి ముల్ల గిరి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి తొర్లపాటి రాజు ఆరోపించారు. చింతలపూడి పట్టణంలో సిపిఐ కార్యాలయం వద్ద విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినా పరిష్కరించలేదని, జగనన్న సురక్ష కార్యక్రమంలోనైనా గ్రామ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - ఏలూరు

మహిళలు, బాలికల పట్ల వేధించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటారని, విద్యార్థులకు అటువంటి సమస్య ఎదురైనప్పుడు దగ్గర్లోని న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి గురువారం ఏలూరులోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల నందు బాధితుల నష్టపరిహారం, యాసిడ్ అటాక్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పానల్ లాయర్ పి.వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు పార్వతీదేవి పాల్గొన్నారు.

36 గంటల ధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10, 11 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద నిర్వహించే 36 గంటల ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు కోరారు. గురువారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తల మండల సమావేశం నాగలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లింగరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ తెలంగాణ కంటే అదనంగా అంగన్‌వాడీలకు జీతాలు పెంచుతానని హామీ ఇచ్చిన విషయం నేటికీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భావి భారత పౌరులకు పౌష్టికాహారం లేకుండా చేస్తుందని విమర్శించారు. సంవత్సరం క్రితమే అంగన్‌వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చినా నేటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. అంగన్‌వాడి సెంటర్లకు వచ్చే లబ్ధిదారులకు నాణ్యమైన పోషకాహారం ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నా, కమిషన్లకు కక్కుర్తి పడి పై స్థాయిలో నాణ్యమైన ఆహారం పంపించకపోవడం సిగ్గు చేటన్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ధర్నాకు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ మండల నేతలు తులసి హేమలత, స్వర్ణలత, మాణిక్యమ్మ, పాల్గొన్నారు.

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ఏలూరు :ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్ క్రాస్ తల సేమియా భవనంలో 9 మంది తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడి నిర్వహించినట్లు జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ప్రెసిడెంట్ ఇండియన్ సొసైటీ వై.ప్రసన్న వెంకటేష్ ఆదేశానుసారం త్వరలో మండల స్థాయి రెడ్ క్రాస్ కమిటీలను 27 మండలాల్లో ఏర్పాటు చేసి రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నామన్నారు. గురువారం తల సేమియా చిన్నారులతో పాటు, వారి తల్లిదండ్రులు 25 మందికి మధ్యాహ్నం ఉచిత భోజనం ఆంధ్ర బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ వేమా హరినారాయణ మనుమరాలు చంద్రజ్యోతి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ, ఆర్ఎస్ఆర్‌కె వరప్రసాదరావు, ఆంధ్ర బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ వేమ హరి నారాయణ, కడియాల కృష్ణారావు, కూచిపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా గురువారం పెంపుడు కుక్కలకు ఉచిత రాబిస్ నివారణ టీకాలు వేసినట్లు పశు సంవర్ధక శాఖ సహాయకులు డాక్టర్ ఎడి సాయి బుచ్చారావు తెలిపారు. ఈ సందర్భంగా జీలుగుమిల్లి ప్రాంతీయ పశు వైద్యశాలలో రాబీస్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాబీస్ వ్యాధి సోకకుండా, రాబీస్ వ్యాధి కుక్కలు, పిల్లుల, గబ్బిలాలు నుంచి సంక్రమిస్తాయనీ ప్రజలకు అవగాహనా కల్పించారు. అనంతరం డాక్టర్ ఎం.సాయి బుచ్చారావు మాట్లాడుతూ మనిషి అనాదిగా పశువులతో మమేకమై జీవిస్తున్నారన్నారు. సహజంగానే కొన్ని వ్యాధులు జంతువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి జంతువులకు సంక్రమిస్తాయన్నారు. పశువులకు సకాలములో టీకాలు వేయించి జాగ్రత్తలు పాటించడం ద్వారా వీటిని నివారించవచ్చున్నారు. అనంతరం గ్రామంలోని 55 కుక్కలకు ఉచితంగా రాబీస్ టీకాలు వేసినట్లు తెలిపారు. పెంపుడు కుక్కలు ఉన్న యజమానులు ఎవరైనా అందుబాటులో లేకపోతే ఆసుపత్రికి వచ్చి టీకాను ఉచితంగా వేపించుకోగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోర్స.పోసమ్మ, సర్పంచి చిర్రి.జగదాంబ, డాక్టర్ జె.లక్ష్మీ ప్రసన్న, గాయత్రి, యన్.రాజు, పి.అచ్చుతరావు, భవానీ, పుష్ప పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భీమడోలు: జంతువుల నుంచి మనుషులకు సోకే జూనోసిస్ వ్యాధుల పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా వ్యవహరించాలని పశు సంవర్ధక శాఖ ప్రాంతీయ పశు వైద్యశాలకు చెందిన సహాయ సంచాలకులు డాక్టర్ ఇక్కుర్తి సాయి రమేష్ కోరారు. జూనోసిస్ డే పురస్కరించుకొని స్థానిక పశు వైద్యశాలలో సహాయ సంచాలకుల ఆధ్వర్యంలో శునకాలకు ర్యాబిస్ వ్యాక్సిన్ ఉచితంగా వేసే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల ద్వారా మనుషులకు 285 రకాల జూనోసిస్ వ్యాధులు సోకుతున్నాయన్నారు. వీటిలో ఒకటైన ర్యాబీస్ వ్యాధి శునకాల ద్వారా మనుషులకు సంక్రమిస్తుందన్నారు. దీని నివారణ కోసం శునకాలకు. ర్యాబీస్ వ్యాక్సిన్ ఉచితంగా వేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. భీమడోలు, ద్వారకాతిరుమల, ఉంగుటూరు మండలాలకు చెందిన 2,792 కుక్కలకు రాబిస్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. కార్యక్రమంలో పూళ్ల పశు వైద్యశాల వైద్యులు డాక్టర్ హరికృష్ణ పాల్గొన్నారు.

నూజివీడు రూరల్: పశువుల ఆసుపత్రిలో గురువారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన 356 కుక్కలకు రాబిస్ నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్ పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకుడు చంద్రశేఖర రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జూలై ఆరవ తేదీన ప్రపంచ జూనోసిస్ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు.

మండవల్లి: పెంపుడు జంతువుల నుంచి ప్రజలకు వ్యాధులు సంక్రమించకుండా ఎప్పటికప్పుడు సకాలంలో టీకాలను వేయించాలని పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ డివి వరప్రసాద్ తెలిపారు. ప్రపంచ జూనోసిన్ దినోత్సవం పురస్కరించుకొని కుక్కలకు యాంటీ ర్యాబిస్ టీకాలను ఉచితంగా గురువారం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కలపై ప్రేమతో, జాగ్రత్తగా మెలగాలన్నారు. డాక్టర్ రామకృష్ణ 42 కుక్కలకు ఉచితంగా టీకాలను వెయ్యడాన్ని సర్పంచి నాగ దాసి థామస్ పరిశీలించారు.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. 308/2016

Between:
Association for Promoting Spirtual & Socio Economic Activities ***...Plaintiff***

AND

Ganta Venkata Ratnam (died) and others ***...Defendants***

R-9: Ganta Karthikeya, S/o. late Venkataratnam, HIndu, aged 28 years, Employee in P.H.C., Sajjapuram, Tanuku, West Godavari District. ***...9th Defendant***

పై నెంబరు దావాలో 9వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 19-7-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
జి.వి.రామలక్ష్మి
రాజమండ్రి
06-7-23 అడ్వకేట్సు, రాజమండ్రి

పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు

ప్రజాశక్తి - చాట్రాయి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష గురువారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించారు. ఎంపిడిఒ కె.దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ ఛైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష ద్వారా 12 రకాల సర్టిఫికెట్స్ ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలో అధికారులు, పార్టీ నాయకులు కలిసి మొక్కలను నాటారు. ముందుగా సిఎం సందేశాన్ని వైఎస్సార్ క్రాంతి పదం ఎపిఎం టి.శేఖర్ చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్, ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది స్టాల్స్ నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది బిపి, షుగర్ పరీక్షల నిర్వహించి సంబంధిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి మండల స్పెషల్ ఆఫీసర్ నెహ్రూ బాబు, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిఒ కె.లక్ష్మి కుమారి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, అంగన్‌వాడీ, ఆశాలు పాల్గొన్నారు.

ముసునూరు: గ్రామ వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ని ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకుంటున్నారని నూజివీడు ఎంఎల్‌ఎ మేకా వెంకటప్రతాప్ అప్పారావు తెలిపారు. గురువారం మండలంలోని రమణక్కపేటలో గ్రామ సచివాలయం నందు జగనన్న సురక్ష పథకంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు, సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు మరెన్నో సేవలందిస్తున్న ఘనత జగన్‌దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు డాక్టర్ ప్రతాప్, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన, రంగు ధనలక్ష్మి గాంధీ, ఎంపిటిసి సభ్యులు కోండా దుర్గాభవానీ వెంకట్రావ్, ఎంపిటిసిలు, పలు శాఖాల అధికారులు పాల్గొన్నారు.

చింతలపూడి: ప్రతి ఇంటికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని సీతానగరం సర్పంచి గాయం మల్లేశ్వరి, ఎంపిపి రాంబాబు అన్నారు. చింతలపూడి మండలం సీతానగరంలో జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామ సర్పంచి గాయం మల్లేశ్వరి ఆధ్వర్యంలో తాహశిల్దార్ కృష్ణజ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన ధృవీకరణ పత్రాలు జారీ చేశారు. ఈ కార్యక్రమములో ఎండిఒ మురళీకృష్ణ, సర్పంచి గాయం మల్లేశ్వరి, సచివాలయం కన్వినర్ తల్లాబత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కైకలూరు:గ్రామాల్లో అభివద్ధి వైకాపాతోనే సాధ్యమని ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ తెలిపారు. గురువారం చటకాయి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి అడవి వెంకట కృష్ణమోహన్, సర్పంచి ఘంటసాల శేషారావు, ఎంపిటిసి సైదు లక్ష్మి రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

In the Court of the Principal Junior Civil Judge, Nuzvid

I.A. No. 5/2022 in O.S. No. 1/2022

Between:
Palagani Kondala Rao ***...Petitioner/ Plaintiff***

Vs

1. Konakala Krishnaiah, S/o. Ramaiah, Hindu, aged about 65 years, agriculturist and properties, Mittagudem Village, presently residing at Annavaram Village, Nuzvid Mandal, Eluru District.
2. Konakala Raja, S/o. Krishnaiah, S/o. Ramaiah, Hindu, aged about 31 years, Agriculturist and Properties, Mittagudem Village, presently residing at Annavaram Village, Nuzvid Mandal, Eluru District.

...Defendant/ Respondent-2

NOTICE

Please take notice that the above said matter is posted to **01-08-2023 at 10.30 hours** before the Hon'ble Court for the appearance of above-named Respondent No.2 either in person or through their counsel to submit answer to the claim of plaintiff. If you fail to appear as said the matter would be decided in your absence as per law.

K.V.K.VIKRAM KUMAR
Advocate for the Plaintiffs/s
Nuzvid, Cell: 9908020999

In the Court of the Principal Junior Civil Judge, Nuzvid

O.S. No. 158/2021

Between:
State Bank of India, Nuzvid Town Branch, Rep. by its Branch Manager/ Principal Officer ***...Plaintiff***

Vs

1. Putla Sowmya, S/o. Premkumar, Hindu, aged 27 years, Properties and resident of D.No. 6-70, Main Road, Edara Post, Agiripalli (Md), Krishna Dist (New Eluru District).
2. Putla Santhosh Prem Kumar, S/o. Eliah, Hindu, aged 56 years, Properties and resident of D.No. 6-70, Main Road, Edara Village, Agiripalli Mandal, Krishna District (New Eluru District). ***...Defendants***

NOTICE

Please take notice that the above said matter is posted to **03-08-2023 at 10.30 hours** before the Hon'ble Court for the appearance of above-named defendants either in person or through their counsel to submit answer to the claim of plaintiff. If you fail to appear as said the matter would be decided in your absence as per law.

K.V.K.VIKRAM KUMAR
Advocate for the Plaintiffs/s
Nuzvid, Cell: 9908020999

In the Court of the Principal Junior Civil Judge, Nuzvid

O.S. No. 1/2022

Between:
Palagani Kondala Rao ***...Plaintiff***

Vs

1. Konakala Krishnaiah, S/o. Ramaiah, Hindu, aged about 65 years, agriculturist and properties, Mittagudem Village, presently residing at Annavaram Village, Nuzvid Mandal, Eluru District.
2. Konakala Raja, S/o. Krishnaiah, S/o. Ramaiah, Hindu, aged about 31 years, Agriculturist and Properties, Mittagudem Village, presently residing at Annavaram Village, Nuzvid Mandal, Eluru District.

...Defendant-2

NOTICE

Please take notice that the above said matter is posted to **01-08-2023 at 10.30 hours** before the Hon'ble Court for the appearance of above-named Defendant No.2 either in person or through their counsel to submit answer to the claim of plaintiff. If you fail to appear as said the matter would be decided in your absence as per law.

K.V.K.VIKRAM KUMAR
Advocate for the Plaintiffs/s
Nuzvid, Cell: 9908020999

In The Court Of The 3rd Addl. District Judge :: Bhimavaram

I.A.No. 1/2023 in O.S.No. 1/2013

Between:
Prayaga Subrahmanya Prabhakara Chiranjeevi Rao ***...Petitioner /Plaintiff***

AND

The Bhimavaram Municipal Council, Rep. by its Chairman, Bhimavaram Municipality, Bhimavaram and Others. ***...Respondents***

12th Respondent:
Gunduboyina Murali Krishna, Foisted Son Of Gunduboyina Vanumulu, D.No. 14-7-10/4, Sree Lakshmi Narasimha Street, (Mini Shiridi Sai Baba Temple Street), 26th Ward, Gunupudi, Bhimavaram-534201 (Proposed Party) (Proposed L.R. of Deceased 4th Defendant)

పై నెంబరు ఎల్.ఆర్.పిటీషనులో 12వ రెస్పాండెంటు అయిన మీకు ఈ నెంబరు పిటీషనరు ఎల్.ఆర్.నోటీసు కోర్టు ద్వారాను, పోస్టు ద్వారాను జారీ చేయించినప్పటికీ 12వ రెస్పాండెంటు సదరు నోటీసులు తీసుకోకుండా తప్పించుకొనుచున్నారు. 12వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం పై నెంబరు పిటీషనును **ది.27-07-2023 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. 12వ రెస్పాండెంటు అయిన మీరు సదరు వాయిదా తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేసుకోవలెను.** లేని ఎడల కోర్టు వారు సదరు వాయిదా తేదీని సదరు పిటీషనును మీ పరోక్షమందు తీర్మానించడమగును.

K.V.SURYANARAYANA
Advocate, Sarrajuvari Street,
Bhimavaram-534201, A.P.
Cell: 98494 04488

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు :: ప॥గో॥జిల్లా :: ఏలూరు

ఇ.పి.నెం. 13/2021
ఇన్
ఓ.ఎస్.నెం. 352/2017

బిట్వీన్:
తోట నాగవెంకట సురేష్ నాయుడు ***...డి. హెచ్.ఆర్***

అండ్

వెన్నవల్లి పద్మ మరియు ఒకరు ***...జె.డి.ఆర్స్***

పై నెంబరు ఇ.పి.గ్రంధములో డిక్రీ బాకీ రాబట్టుటకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు నిర్ణయించినారు. వేలం తేదీ **ది.21-08-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట వేలం జరుపబడును.** కాబట్టి వేలంలో పాల్గొనవల్సిన వారు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

ప॥గో॥జిల్లా, పెద్దవేగి మండలం, రామశింగవరం విలేజ్ మరియు పంచాయితీ పరిధిలోని జిరాయితీ మెరక ఆర్.యస్.నెం. 170/3రులో య.2-92ట్లులలో మధ్యన య.0-06 సెంట్లు అనగా చ॥గ॥ 290.4.0లు స్థలం ఇందుల ఆర్.సి.సి. డాబా బిల్డింగునకు హద్దులు: ***తూర్పు:*** 4 గజముల వెడల్పు గల దారి. ***దక్షిణం:*** కొమ్మిలి రాంబాబు గారు క్రయము పొందిన భూమి. ***పడమర:*** తమ్మిశెట్టి శ్రీనివాస్ గారి భూమి. ***ఉత్తరం:*** అడపా రాంబాబు గారు క్రయము పొందిన భూమి.

ఈ హద్దుల మధ్య య.0-06 సెంట్లు భూమికి సరియగు చ॥గ॥ 290.4.0లు స్థలం యందుల ఆర్.సి.సి.డాబా బిల్డింగు యావత్తు ఈజుమెంటు హక్కులతో సహా.

డి. హెచ్.ఆర్.విలువ : రూ.08,00,000/-
అమీనా విలువ : రూ.14,11,240/-
వేలం తేదీ : ది.21-08-2023

మాగంటి లక్ష్మణ్ కుమార్
కె.వి.ఎస్.సోమయాజి
అడ్వకేట్స్, ఏలూరు.
సెల్: 98852 79889